సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 03, జూలై 2024 పేజీలు - 8

## డిసిఎంఎస్ చైర్మన్‌ని సన్మానించిన తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డిని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మంగళవారం పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా ఉన్న అవకాశాలకు తోడ్పాటు కల్పించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- ఆరోగ్య మహిళా కార్యక్రమం ఆకస్మిక తనిఖీ
- ప్రజా పాలన సేవా కార్యక్రమం పరిశీలన
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచన

నూతనకల్, మేజర్‌న్యూస్ : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధి బారిన పడకుండా కాపాడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి రోగాల బారిన పడకుండా కాపాడాలని ఆశ వర్కర్లకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సంబంధిత విషయాలను తెలుసుకున్నారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రాన్ని, ఔషధాలయాన్ని,రికార్డులను పరిశీలించారు. ఔషదాలయంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మాత్రలు, టీకాలు సరిపడా ఉన్నాయా లేవా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరియైన చికిత్సను అందించి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విధంగా జాగ్రత్త వహించాలని ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా విద్యార్థులు పయనించాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని తహ సిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఏ విధంగా నమోదు చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించి, మేను ప్రకారము పోషకాహార పదార్థాలను గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు అందించాలని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. అధికారులం దరూ సమయపాలన పాటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, వైద్యాధికారి కీసర ఆశ్రిత, మండల విద్యాధికారి రాములు నాయక్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.










## గెలిపించిన ప్రజలే నాయకులను తిరిగి వాపస్ రపించే

# "రైట్ టూ రికాల్" వ్యవస్థ రావాలి





**- తీన్మార్ మల్లన్న**

భువనగిరి మేజర్‌న్యూస్ః బల్వంరాయ్ మెహతా కమీటి వలన స్దానిక సంస్దలు ఏర్పాడి గ్రామాల అబివృద్ధికి తోడ్పడ్డాయని,గ్రామ సర్పంచుకు ప్రభుత్వానికి అనుసంధాన వ్యవస్దలని ఎంఎల్‌సి తిన్మార్ మల్లన్న అన్నారు.గెలిపించిన ప్రజలే తిరిగి నాయకులను వాపస్ పిలిచే "రైట్ టూ రీకాల్"వ్యవస్ద రావాలని, తద్వార ప్రజలకు మంచి జరుగుతుందని తెల్పారు.తిరిగి ప్రజల అభిమానం పొంది ఎన్నిక కావచ్చునని తెల్పారు.భవిష్యత్ తరాలకు అవసరం అని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు వ్యవస్దలు బాగుపడుతాయని అన్నారు.జిల్లా అబివృద్దిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో జరిగినదని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు,మండల పరిషత్ అధ్యక్షులు ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా శాసన మండలి సభ్యులు తిన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎలిమినేటి సందీప్ రెడ్డి మాటలాడుతు జిల్లాలోని అన్ని గ్రామాలు అబివృద్దిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో అబివృద్ది జరిగినదని తెల్పారు. స్దానిక సంస్దలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే మాటలాడుతు 73వ రాజ్యంగ సవరణ ద్వార గ్రామాలను బలోపేతం చేయడానికి మూడు అంచెల పంచాయితి రాజ్ వ్యవస్ద ఏర్పాడినదని,గత 5 సంవత్సరాల కాలంలో గ్రామాల అబివృద్దికి ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు విశేష కృషి చేసారని తెల్పారు. కరోనా సమయంలో కూడ ధైర్యంగా మిగతా 2లో

## యాదాద్రి ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు. సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ తక్కువగా ఉంది.భక్తులు లేక పోవడంతో పరిసరాలలో సందడి తగ్గింది. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 19,21,613.



సూర్య



# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళ వారము భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బొక్క ఆధ్వత్ రెడ్డి తండ్రి బొక్క రామకృష్ణా రెడ్డి కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2,50,000 ఇలా ఎల్‌ఓసి చెక్కును వారికి ఆయన అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మండల నాయకులు చిలుకల సంతోష్ యాదవ్, నాయకులు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# "రైట్ టూ రికాల్" వ్యవస్థ రావాలి

*(మొదటిపేజీ తరువాయి)*

గ్రామాలలో తిరిగి ప్రజలకు ధైర్యం చూపారని తెల్పారు. ప్రజాప్రతినిధులు పదవి కాలం పూర్తి అయిన కూడ మీరు ప్రజా అబివృద్ధికి సూచనలు ఇవ్వాలని కోరారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి మాటలాడుతు గత 5 సంవత్సరాల కాలంలో జిల్లాలో జరిగిన అబివృద్ధిని వివరించారు. ఈ సందర్బంగా 17 జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాలు ,21 వివిధ స్టాండింగ్ కమీటి సమా వేశాలు జరిగినాయని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు తిన్మార్ మల్లన్న ,కలెక్టర్ హనుమంత్ కే. జండగే, జిల్లా స్దానిక సంస్దల ఆదనపు కలెక్టర్ గంగాధర్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అదికారి శోభారాణి పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యే పై పెత్తందార్ల కుట్రలతో నిరసన తెలుపడం సిగ్గుచేటు

## భూతం లింగయ్య యాదవ్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, స్నేహశీలి, పేదల పెన్నిధి, దళిత ఎమ్మెల్యే మందుల సామేలు పై అగ్రకుల పెత్తందార్ల కుట్రలకు దగా బడి నమ్ముకున్న సొంత పార్టీ వాలే ఎమ్మెల్యే పై నిరసన తెలపడం దారుణమని, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు వి హెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు భూతం లింగయ్య యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యేగా మందుల సామేలను 50,000 వేల మెజార్టీతో గెలిపించిన చరిత్ర తుంగతుర్తి గడ్డకు ఉన్నదని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో సైతం శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపులో 70 వేల మెజార్టీ తీసుకురావడానికి ఎమ్మెల్యే సామెల్ అహర్నిశలు కృషి చేసినట్టు తెలిపారు. దీనితో కావాలని మండలాల్లోని కొంతమంది పెత్తందారులు, భూస్వాముల నాయకుల మాయమాటల్లో పడి, దళిత ఎమ్మెల్యే పై నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రమని, కొత్త నాయకులు వస్తుంటారు, పాత నాయకులు పోతుంటారు కాంగ్రెస్ పార్టీ దృష్టిలో అందరూ సమానులే అన్నారు. కావాలని కొంతమంది స్వార్ధ నాయకులు తమ ప్రయోజనాల కోసం, దళిత ఎమ్మెల్యే పై విమర్శలు చేయడానికి పూనుకోవడం, సరి అయినది కాదని ముందు ముందు ఇటువంటి చర్యలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు ఐకమత్యంతో మెలిగి పార్టీ అభివృద్ధి కొరకు తోడ్పడాలని కోరినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## – బీజేవైఎం



భువనగిరి మేజర్‌న్యూస్ః ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కొరుతు బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కమీటి ఇచ్చిన పిలుపు మేరకు ప్రభువనగిరి పట్టణ కేంద్రంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆద్వర్యంలో స్దానిక తహసీల్దార్ కార్యలయం ముందు నిరుద్యోగ ధర్నా కార్యక్రమమును నిర్వహించారు. ఈ ధర్నా నిర్వహిస్తున్న సమయంలో జిల్లా పరిషత్ కార్యలయంలోకి పోవుచున్న ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను అడ్డుకోవడం జరిగినది. ఈ సందర్బంగా పోలీసులకు,బీజేవైఎం కార్యకర్తలకు,నాయకులకు మధ్య తోపులాట జరిగినది. తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల సమస్యలపై మాటలాడాలని నినాధాలు చేసారు. నిరుద్యోగుల పేరు చెప్పుకుని నిరుద్యోగులకు న్యాయం చేయా లని కోరారు. అనంతరం తీన్మార్ మల్లన్నకు వినతి పత్రం ఇచ్చారు. కొంతమంది కార్యకర్తలపై కేసులు నమోదు అయినాయి. ఈ ధర్నా కార్యక్రమములో బీజేపీ భువనగిరి పట్టణ అధ్యక్షులు ,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రమేష్ మాటలాడుతు గ్రూప్-1 విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 1:100 మెయిన్ ఎగ్జామ్స్ అభ్యర్దుల అర్హత పెంచాలని,గ్రూప్ -2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని,డిఎస్‌ని వాయిదా వేసి, మేగా డిఎస్‌ని ప్రకటించి, డిఎస్‌సిలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని మరియు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో బీజేవైఎం నాయకులు మల్లిఖార్జున్,మంగు నరసింహరావు,శ్రీధర్, నరేష్, కృష్ణ, మహేందర్, రావుల సంతోష్,బోడ స్వామి, నరాల రమేష్,ముత్యాల సాయికిరణ్, బాలరాజు యాదవ్,మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరధ,జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా,పాదరాజు ఉమాశంకర్‌రావు,వైజయంతి,నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాకల శ్రీనివాస్‌ను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ



భువనగిరి మేజర్‌న్యూస్ః ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటి ద్వార డాక్టరేట్ అందుకున్న బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్‌ను భువనగిరి మండల బీఆర్ఎస్ పార్టీ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాటలాడుతు ర్యాకల శ్రీనివాస్ చేస్తున్న ప్రజా సేవలను గుర్తించి యూనివర్సిటి వారు డాక్టరేట్‌ను ఇవ్వడం చాలా గొప్ప విషయం అని కొనియాడినారు. రాబోయె రోజులలో మరింత సేవలను విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమములో పాండు,బీరు మల్లయ్య,అంజనేయులు,చింతల కిష్టయ్య,ఎడ్ల సత్తిరెడ్డి,ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,కంచి మల్లయ్య,సందెల సుధాకర్,సిల్వేరు యేసు,నక్కల చిరంజీవి,కుతాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 ఎకరాల వరకే రైతు భరోసా వర్తింప చేయాలి

నడిగూడెం, మేజర్‌న్యూస్ ; ఐదు ఎకరాల లోపు సాగు భూమికే రైతు భరోసా వర్తింపచేయాలని రైతులు ప్రభుత్వానికి విజప్తి చేశారు. మంగళవారం మండలంలోని నడిగూడెం, కాగిత రామచంద్రపురం, తెల్లబెల్లి ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కొరకు ప్రత్యేక మహాజన సభ సదస్సు నిర్వహించారు. సదస్సులోరైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా పథకం వర్తింపచేయాలని రైతులు తమ అభిప్రాయం తెలిపారు. వ్యవసాయేతర భూములకు రైతు భరోసా పథకం వర్తింపచేయాలని రైతులు పూర్తిస్దాయిలో న్యాయం జరగాలంటే రైతు భరోసాకు బదులుగా మద్దతు ధర కింటాకు 3000 నిర్ణయించి 1000 రూపా యల బోనస్ అమలు చేస్తే బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్‌లు కొల్లు రామారావు,గోసుల రాజేష్,బుర్ర వెంకటేశ్వర్లు, జిల్లా సహకార బ్యాంక్ ఆడిట్ అధికారి శ్రీనివాసు, ఇంచార్జి వ్యవసాయ అధికారి శ్రీనివాసు, ఇంచార్జి వ్యవసాయ అధికారి రాజు, జిల్లా సహకార బ్యాంక్ జూనియర్ ఇన్స్పెక్టర్ ఆనంద్, మండల అధ్యకులు బూత్కూరి వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్ సుధాకార్ రెడ్డి ,రమాదేవి వెంకటేశ్వర్లు, జయమ్మ వెంకట్ రెడ్డి బొందయ్య సీఈవోలు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైవే వేశారు సర్వీస్ రోడ్డు మరచినారు

## ఎండి జహంగీర్



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద హైవేకు ఇరువైపుల సర్వీసు రోడ్డు వేయకపోవడంతో నేడు ప్రముఖ స్వర్ణగిరి దేవాలయంనకు వచ్చు పోవు భక్తులకు తీవ్ర ఇబ్బందులు,యాక్సిడెంట్స్ జోన్‌గా అక్కడ తయారైనది అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఈ సందర్బంగా సిపిఎం పోరుబాట కార్యక్రమములో భాగంగా మాటలాడుతు ప్రతి రోజు స్వర్ణగిరి దేవాలయంనకు వేల సంఖ్యలో భక్తులు రావడంతో అక్కడ సర్వీసు రోడ్డులు లేకపోవ డం చాలా ఇబ్బందులకు భక్తులు గురి కావలసి వస్తుందని తెల్పారు. ప్రజలు పోవు మార్గంలో హైవేలు ఉంటే అక్కడ బ్రిడ్జీలు నిర్మించాలన్న నిబంధనలు ఉన్న ఇక్కడ నిర్మించకపోవడం ,ఇకనైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగిన నిర్ణయాలను తీసుకుని,భక్తుల ప్రాణాలను కాపాడాలని,సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు,పట్టణ నాయకులు ఎల్లయ్య,అంజయ్య,బాలకృష్ణ,లావుడియా రాజు,చింతల శివ,లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం

## – కలెక్టర్ హనుమంత్ కే. జండగే

భువనగిరి మేజర్‌న్యూస్ః ప్రజల ఆరోగ్యం విషయంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్దారని జిల్లా కలెక్టర్ హనుంమత్ కే. జండగే అన్నారు. డా॥బిసి రాయ్ మరియు డాక్టర్స్ డే సందర్బంగా సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాటలాడుతు మనకు ఎదైన ఆరోగ్య సమస్య వస్తే డాక్టర్ దగ్గరకు పోతాం,కాని కొన్నింటికి అసలు సమయం ఉండదు. మన ఆరోగ్యానికి ఏ సమస్యలు వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న డాక్టర్ దగ్గరకు పోతాం,కాని డాక్టర్ ఎమి పని ఉన్న మన ఆరోగ్యం కాపాడడానికి శదవిధాలు ప్రయత్నం చేసారు. అదే డాక్టర్ వృత్తి. అమ్మ జన్మనిస్తే,డాక్టర్లు మనకు పునర్జన్మలు ఇస్తారు. డాక్టర్స్ డే సందర్బంగా డాక్టర్లు తమ కుటుంబాలతో గడపకుండ ఒక మంచి కార్యక్రమమును నిర్వహించడం మంచి తరుణం అని అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్లు గిరిధర్,యశోధ,విజయ్ బార్గవ్,కృష్ణ చైతన్య,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అధ్యక్షులు డా॥లక్ష్మీనరసింహరెడ్డి,వైస్ చైర్మపన్ దిడ్డి బాలజీ,రాష్ట్ర కమీటి సభ్యులు మహేందర్‌రెడ్డి,సద్ది వెంకట్‌రెడ్డి,స్నేహ శాంతి,చల్లా జయశ్రీ,శెక్ హమీద్ పాషా,అంజయ్య,రాంబాయి,జంపాల అంజయ్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ఆధ్యక్షులుగా దబ్బుటి శేఖర్ ఎన్నిక



భువనగిరి(చౌటుప్పల్) మేజర్‌న్యూస్ : సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా దబ్బుటి శేఖర్ మాటలాడుతు 2020లో చైటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా పని చేయడం జరిగినదని,2022లో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమితులై ,తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమీటి ఈ పదవిని ఇచ్చారని తెల్పారు.జిల్లా ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెల్పారు. సమాచారం హక్కు రక్షణ చట్టం-2005 గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తానని తెల్పారు.

# భారత ప్రదాని మోడీ దిష్టిబోమ్మను దగ్ధం చేసిన యూత్ కాంగ్రేస్



భువనగిరి మేజర్‌న్యూస్ఃబీజేపీ ప్రభుత్వం కేంద్రంలో 10 సంవత్సరాలు పాలన చేసి 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి నేటికి ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వకుండ,బీజేపీ అనుబంద సంఘం బిజేవైఎం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వన్ని బిజేపీ ప్రభుత్వాన్ని నిలదీయకుండ రాష్ట్రంలో ధర్నాలు చేయడం ఏమిటి అని మంగళవారం భువనగిరి అంబెద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రేస్ అసేంబ్లీ అధ్యక్షులు అవెస్ చీస్తీ ఆద్వర్యంలో భారతప్రదాని దిష్టి బోమ్మను దగ్దం చేసారు.ఈ సందర్భంగా మాటలాడుతు ప్రతి సంవత్సం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చి నేటికి ఒక ఉద్యోగం కూడ ఇవ్వలేని బిజెపి ప్రభుత్వాన్ని అడగాలని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ దాని అనుబంద సంఘాలు తెలంగాణలో ధర్నాలు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు.కేవలం మతరాజీకియాలు మాత్రమే యేస్తు పబ్బం గడుపుతున్నది అని అన్నారు.బీజేపీ వారు దమ్ము ధైర్యం ఉంటే కేంద్ర మంత్రలు అయిన బిజెపి కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఇంట ముందు ధర్నాలు చేయాలని అన్నారు.ఏ ఒక్క యువతకు ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని,కాని మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప దేనికి పనికి రాని పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రేస్ పార్టీ "ఆరు గ్యారంటి"పథకాలను అమలు చేస్తుందని,ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను ,నోటిఫికేషన్లను ఇస్తుంది కేవలం కాంగ్రేస్ పార్టీ మాత్రమేనని తెల్పారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి కార్యదర్శి ప్రమోద్ కుమార్,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్,యువజన కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్,పడిగేల ప్రదీప్,డీసీసీ ప్రదాన కార్యదర్శి ఎండి మజహర్, సలావుద్దీన్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఈరపాక నరసింహ, గంగా, పుట్ట గిరిష్, వెంకటేశ్,చల్లగురుగుల రఘుబాబు,సాయికిరణ్ పాల్గోన్నారు.

# బీబీనగర్ చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

## బీజేపీ జిల్లా నాయకులు పిట్టల అశోక్

బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ చెరువు అలుగు కింది భాగంలో గత సంవత్సరం పెద్ద బుంగపడగా నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని వెంటనే చెరువుకు మరమ్మతులు చేపట్టాలని బీజేపీ జిల్లా నాయకులు పిట్టల అశోక్ అన్నారు.చెరువుకు మరమ్మతులు చేపట్టాలని యాదాద్రిభువనగిరి జిల్లా పరిపాలన అధికారి జగన్‌కు మంగళవారం బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ సంవత్సర కాలంగా బీబీనగర్ ప్రజలు వివిధ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన్నపటికి ప్రయోజనం



లేకుండా పోయిందని వారు వాపోయారు.మరమ్మతులు చేపట్టకపోతే అలుగు కొట్టుకపోయే ప్రమాదం ఉందని,నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో నాయకులు ప్రయోజనం పొందడం కోసం గత ప్రభుత్వం ఎలాంటి ప్రొసీడింగ్స్ లేకుండా కాంట్రాక్టర్‌తో ఒప్పదం లేకుండా బీబీనగర్ చెరువును మిని ట్యాంకుబండ్‌గా చేస్తామని శంకుస్థాపన పనులు చేయడం జరిగిందని తెలిపారు.చెరువు కట్టను ఆనుకొని పెద్దపెద్ద కందకాలు తీసి ఎక్కడికక్కడ వదిలిపెట్టారిని వర్షాలు ఎక్కువ పడితే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చెరువును సందర్శించి మరమ్మతుల పనులు ప్రారంభిస్తామని చెప్పిన్నపట్టికి ఇంత వరకు అమలు చేయలేకపోయారని అన్నారు.చుట్టూ దాదాపు 20 కిలోమీటర్ల మేరకు భూగర్భ జలాలను అందించే చెరువును కాపాడుకోవల్సిన అవసరం ఎంతైన ఉందని,తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి అత్యవసర పనుల కింద నిధులు మంజూరు చేసి చెరువుకు తగిన మరమ్మతులు చేయించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వంగరి పరంకుశం,ముత్తోజ్ అశోక్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలో రాంలింగంపల్లి గ్రామంలో 20లక్షల నిధులతో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో దూర ప్రాంతాలకు వెళ్ళకుండా గ్రామాలలోనే వైద్య సదుపాయం ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టుందన్నారు. తెలంగాణ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. మహిళల శ్రేయస్సు కోసం గృహలక్ష్మి, ఫ్రీ కరెంట్ , 500 వందలకే గ్యాస్ సిలిండర్, ఫ్రీ బస్సులాంటి సంక్షేమ పథకాలతో మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకొని జీవించడానికి చేయూతనిస్తుందని అన్నారు. రైతు భరోసా ,రుణమాఫీ ఇచ్చి తీరుతామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, ఎంపీటీసి సభ్యులు ఎర్వ హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంఛ్ యాంజాల కళ, బొమ్మలరామారం మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, బొల్లంపల్లి తిరుపతి రెడ్డి, బుడమ శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బేతాళ శ్రీనివాస్ ,వైద్య సిబ్బందితో పాటు అధికారులు అనధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇమ్మడి సతీష్ బాబు ఆధ్వర్యంలో

# పది సిమెంట్ బెంచీల ఏర్పాటు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ వాసవీ క్లబ్స్ జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్ బాబు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు ఇమ్మడి మోహన్‌రావు, లీలావతి స్మారకార్థం



రూ.40 వేల విలువైన 10 బెంచీలు కొనుగోలు చేసి పలు కూడళ్లలో ఏర్పాటు చేయించాడు. కోర్టు ఆవరణలో, నయానగర్ కాలనీలో, 31వ వార్డులో పలు చోట్ల సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయించాడు. ఎం ఎస్ విద్యా సంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాత ఇమ్మడి సతీష్ బాబు దాతృత్వాన్ని కొనియాడారు. న్యాయవాదులు నర్సయ్య, బాలయ్య, రవీందర్, నవీన్, మురళి, మాజీ కౌన్సిలర్ పాలూరి సత్యనారాయణ, మక్బూల్, లక్ష్మి పాల్గొన్నారు.

# హోమియో వైద్యులకు ఘనంగా సన్మానం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పందిరి ఫౌండేషన్, సంపూర్ణ హోమియో హాస్పిటల్ సౌజన్యంతో హోమియో వైద్యులు తోట రవి, అత్తలూరి శ్రీదివ్యలను ఘనంగా సన్మానించారు. పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఎస్ ఎస్ రావు, మేళ్లచెర్వు అనిత రామకృష్ణ, భార్గవి, తోట కిరణ్, అత్తలూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు భరోసా పై నేడు రైతులతో సమావేశం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రైతు భరోసాపై కోదాడ పీఏసీఎస్ ఆవరణలో నేడు రైతులతో సమావేశం నిర్వహిస్తు న్నట్లు చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రైతు బంధు ఎన్ని ఎకరాల వరకు ఇస్తే రైతులకు లబ్ది జరుగుతుంది, ఎంత మేర ఇవ్వాలి తదితర అంశాలపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తు న్నట్లు వివరించారు. సభ్యులతో పాటు రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

## టీపీటీఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షుడు బడుగుల సైదులు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని టీపీటీఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షుడు బడుగుల సైదులు కోరారు. పదోన్నతుల వలన ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులను వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చేసి రిలీవ్ చేయాలన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# రాహుల్ గాంధీని అరెస్ట్ చేయాలి

### వంగూరి రాఖీ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో రాయబరెలి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ మాట్లాడుతూ హిందువులపై, కాంగ్రెస్ పార్టీవిషం చిమ్ముతున్న దన్నారు. పార్లమెంట్ సాక్షిగా హిందువులను రాయబరాలి ఎంపీ రాహుల్ గాంధీ కించపరుస్తున్నాడన్నారు. కాంగ్రెస్ విధానం మొదటి నుండి హిందువులకు వ్యతిరేకం అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో హిందువులను కించపర్చిన రాహుల్ గాంధీ తీరుపై నల్గొండ జిల్లా బీజేవైఎం జిల్లా కమిటీ స్పందించారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ హిందువు అని చెప్పు కునేవారు, హిందుత్వం కోసం పని చేసే వారు హింసను, అసత్యాన్ని మాట్లాడుతా రని అన్నాడు. దీన్ని వంగూరి రాఖీ తీవ్రంగా ఖండించారు. భారత దేశం ఎప్పుడూ కూడ ఎవరిపై దాడులు చేయలేదని, మతాలకు సంబంధించిన వ్యక్తుల యొక్క దాడులను తట్టుకొని ఈ దేశం నిలబడిందని అన్నారు. ఈ దేశం ఎప్పుడూ అక్రమాలు చేయలేదని, హింసను ప్రేరేపించలేదని ప్రపంచమంతా ఒక్కటేనని చెప్పే ధర్మం హిందుత్వమని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాల కోసం నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ యొక్క మనస్తత్వాన్ని, అలోచన విధానాన్ని బయటపెట్టాడని అన్నారు. దేశంలోని హిందువులందరూ దీన్ని గమనించాలని, వీటిని తీవ్రంగా ఖండించాలని, కాంగ్రెస్ పార్టీ అలోచన విధానం దేశానికి ఎంతో ప్రమాదకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అలోచన విధానం మానుకోవాలని వంగూరి రాఖీ డిమాండ్ చేసారు. ఇట్టి విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ సిఐని కోరారు.

# ప్రవేట్ పాఠశాల ఆగడాలు అరికట్టాలి

### ధర్మ సమాజ్ పార్టీ శ్రీను



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రైవేటు పాఠశాలల ఆగడాలను అరికట్టాలని ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా లో ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్నటువంటి దోపిడీ, ఫీజులు, యూనిఫామ్స్, బుక్స్ దోపిడీలో నియంత్రణ తక్షణమే చెప్పట్టాలని, ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో 25% రిజర్వేషన్ అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు విషయం పై శ్వేత పత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా అన్ని పాఠశలల్లో ఓకె రకమైనటువంటి ఫీజు విధానం అమలు చేయాలి. అదే విధంగా బెస్ట్ అవైల బుల్ స్కీమ్ క్రింద ఎంపిక చేయబడిన పాఠశాలల్లో యాజమాన్యం విఫలం అయి నది. ఇట్టి విషయం పై విద్యార్థుల తల్లిదండ్రుల విద్యార్దులకు ప్రభుత్వం అందచేస్తు నటువంటి నిధుల విషయం పై కల్పించాలి డిమాండ్ చేశారు. పై విషయం గురించి ప్రభుత్వం స్పందించకపోతే ధర్మ సమాజ్ పార్టీ తరుపున జూలై 8వ తారీ ఖున భారీ ధర్నా చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు వెంకన్న, శంకర్, జగన్, ఎల్లయ్య, మహేశ్వర చారీ, రవి, సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు చిత్తశు ద్ధితో పనిచేయాలి అని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అన్ని బలాల కంటే ప్రజాబలం గొప్ప దని కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతో రాష్ట్ర సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. విద్య, వైద్యం, ఎలక్ట్రానిక్, సాగునీరు పై అధికారులు తప్పకుండా దృష్టి సాధించాలి అన్నారు. గ్రామాలలో విద్యుత్ సప్లైలో అంతరాయం జరిగితే ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు స్పందించాలి, కానీ గతంలో మాదిరిగా ఫోన్ స్విచాఫ్ చేసుకుని నిర్లక్ష్యం వహించడం కరెక్ట్ కాదన్నారు. అవినీతికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడం చేత వారిని పదవి విరమణ పొందుతున్న వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి మెమాంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్ దంపతులు, జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల. నాగభూషణం, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్, వైస్ఎంపీపీ యాది గౌడ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, అంగరేకుల. గోవర్ధన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండల్, శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్పిటిసి హరి నాయక్, రవి నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

### విద్యార్థులకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దేవరకొండ డిపో బస్సు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు మారుమూల గ్రామం నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యకు పెద్దపీట వేస్తున్నామని, అదేవిధంగా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ స్కూల్ల అన్నిటిని రీఓపెన్ చేపిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ రైస్‌ఉన్నిసా బేగం, సిబ్బంది, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.



# పద్మ నాయక వెలమసంఘం కార్యాలయానికి భూమి పూజ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో పద్మ నాయక వెలమ మ్రు వంశీయుల సంఘం కార్యాలయానికి ఆ సంఘ నాయకులు మంగళ వారం భూమి పూజా నిర్వహించారు. త్వరలోనే కార్యాలయ ఏర్పాటు, ఫౌంక్షన్ హాల్ నిర్మాణ పనులు చెపడుతామని అన్నారు. మ్రు వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్నట్టు కుల సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలపతి రావు, ప్రధాన కార్యదర్శి మ్రు పాండు రంగారావు, వెలమకుల సంఘ నాయకులు, కమిటీ మెంబర్లు కులస్థులు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా

# మండల అధ్యక్షులుగా కంభంపాటి భూపాల్

### - మునుగోడు మండలం కిసాన్ మోర్చా పూర్తి స్థాయి మండల కమిటీ ఎన్నిక



మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మునుగోడు మండల అధ్యక్షుడుగా మండలంలోని పులిపల్పుల గ్రామానికి చెందిన కంభం పాటి భూపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటించినారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చామండల ఉపాధ్యక్షులుగా పుల్కరం నర్సింహ, నగరికంటి క్షేత్రయ్య, వనం రవి, నాతి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శిగా కొండ మల్లేష్, భీమగోని చంద్రమోహన్, కోశాధికారిగా బత్తుల వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా జక్కడి రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల కార్యదర్శులుగా నలుగురు సభ్యులను మండల అధికార ప్రతిని ధులుగా ఇద్దరు సభ్యులను మండల కార్యవర్గ సభ్యులుగా 9 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని కిసాన్ మోర్చా కార్యవర్గంలో తీసుకున్నందుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రైతుల సమస్యల మీద పోరాడుతామని తెలిపారు.

# భార్యను పాఠశాలలో జాయిన్ చేసుకున్న భర్త



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పు రం గ్రామంలో ప్రభుత్వ పాఠ శాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించి బది లీ పై పోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా వచ్చిన ఎస్.విజ యను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తన భర్త అయినా సిరికొండ నరసింహారావు పాఠశాలలో జాయిన్ చేసుకున్నారు.

# రైతు బంధు పథకం పై రైతుల అభిప్రాయాల స్వీకరణ

### - పిఎసిఎస్‌లో ప్రత్యేక సర్వసభ్య సమావేశం

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణా రాష్ట్ర పభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం కార్యాలయంలో రైతు బందు పై ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన సహకార కేంద్ర బ్యాంక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రైతుబంధు సమస్యల గురించి రైతుల నుండి తమ అభిప్రాయములను సేకరించినారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఎ యల్లయ్య, డిసిఓ కార్యాలయము నుండి డిప్యూటీ రిజిష్టర్ గోలి శ్రీనివాస్, సహకార శాఖసిబ్బంది వి.విజయ్ కృష్ణ, నర్సింహ్మా హాజరై రైతుబంధు సమస్య గురించి స్వీకరించిన సలహాలు సూచనలు సహకార శాఖ అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశములో సంఘ పాలక వర్గ సభ్యులు మరియు వ్యవసాయ శాఖ ఏఈఓలు, సంఘ కార్యదర్శి మరియు సిబ్బంది, రైతులు సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం మా సేవలు ప్రజాసేవకే

### - ఎంపీపీ, జడ్పిటిసి - ఐదేళ్ల పాలన సంతృప్తినిచ్చింది

### - ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపిటిసిలకు జడ్పిటిసికి ఘనంగా వీడ్కోలు

### - ఐదు సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి మా యొక్క ధన్యవాదాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరంతరం మా సేవలు ప్రజా సేవకే అని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజులు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఎంపీటీసీలు, జడ్పిటిసి వీడ్కోలు ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల పాలన సంతృప్తినిచ్చింది అన్నారు. ఐదు సంవత్సరాలుగా మండలంలోని అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్ళమన్నారు. ప్రతి మండల సర్వసభ్య సమావేశంలో పార్టీలకు ఆతీతంగా అందరం కలిసి మెలిసి ప్రజా సమస్యల మీద దృష్టి సారించి ముందుకు తీసుకెళ్లామన్నారు. ఇక నుంచి మా పదవి కాలం పూర్తి అయిన నిరంతరం మా సేవలు ప్రజాసేవకే అంకితం అన్నారు. ఇక నుంచి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్క అధికారి ప్రజా సమస్యల మీద దృష్టి సారించాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో ఎక్కడ కూడా రాజీపడకుండా జిల్లాలోనే మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా పనిచేశాము అన్నారు. మండలంలో కొన్ని గ్రామాలు అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం అభినందనీయం అన్నారు. అందుకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయడం హర్షనియం అన్నారు. రాబోయే రోజుల్లో అవకాశం ఉంటే మళ్లీ మండలంలో ప్రజా ప్రతినిధులుగా సేవలు చేయడానికి వచ్చి నిరంతరం ప్రజాసేవ చేస్తామన్నారు. అనంతరం ఎంపీటీసీలకు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. అనంతరం ఎంపీటీసీలు ఐదు సంవత్సరాలగా అభివృద్ధి విషయంలో సహకరించిన ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్‌ను జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గత ఎంపీడీవోలుగా పని చేసిన సునీత, రాపర్తి భాస్కర్, మునుగోడు ఎంపిడిఓ కే.పూజ కార్యాలయ సిబ్బంది సూపరింటెండెంట్ మేకల విజయ భాస్కర్, వెంకటరమణారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిటిసిలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మునుగోడును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

### - డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

### - మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం

### - 5 సం లు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : ఎంపీపీ జడ్పిటిసి

### - మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడును ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అధ్యక్షతన జరిగిన చిట్ట చివరి సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై మొదటిసారి మునుగొడుకు వచ్చిన కుంభం శ్రీనివాస్ రెడ్డికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలుకుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఐదు సంవత్సరాలుగా జడ్పిటిసి, ఎంపీటీసీలు, అధికారులు సమన్వయంతో పనిచేయడం చాలా సంతోషకరం ఉన్నారు. ఇకనుంచి కూడా ప్రజా ప్రతినిధులు పదవి కాలం పూర్తి అయిన ప్రజా ప్రతినిధులు సమస్యల మీద అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాబోయే వారం రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రివర్యులు కాబోతున్నారని మునుగోడు నియోజకవర్గం ఆదర్శవంత నియోజవర్గంగా తీర్చిదిద్దుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా పనిచేసిన ప్రజాప్రతినిధుల సేవలను ఆయన కొనియాడారు. మండల అధికారులు ప్రజా సమస్యల మీద అధికారులు దృష్టి సారించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఇక నుంచి ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్‌లు మాట్లాడుతూ మా పదవి పూర్తయిన నిరంతరం మా సేవలు ప్రజాసేవకే అన్నారు. ఐదు సంవత్సరాలు మండలంలో ప్రతి సమస్య మీద అందరం కలిసి సమన్వయంతో పనిచేశామన్నారు. ఎలాంటి పొర పచ్చాలు లేకుండా పార్టీలకతీతంగా పనిచేయడం మా అదృష్టం అన్నారు. ప్రజా సమస్యల గురుంచి అధికారులను మందలించాము తప్ప ఎవరిని కూడా చిన్న చూపు లేదని అన్నారు. ఇక నుంచి మండల సమస్యల మీద దృష్టి సారించింది అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంత వీణ, మండల అభివృద్ధి అధికారి కే.పూజ, మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, ఎంపీటీసీ లు అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద చేనేత కార్మికులకు చేయూతనందించిన తడక రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం వారి సహకారంతో 5గురు నిరుపేద చేనేత కార్మికులకు 1 సంవత్సరం పాటు త్రీఫ్ట స్కీమ్ పొదుపు పథకం సంబంధించిన గ్రాంట్ మొత్తాన్ని ఆయన చెక్కు రూపంలో వారికి టిఆర్ యువసేన, తడక రమేష్ అభిమానుల ఆద్వర్యంలో అందజేసి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో చింతకింది రమేష్, పాలధి యాదగిరి, ముస్కూరి నర్సింహ, మంగళపల్లి రాజరమేష్, సీతా పాండు, కర్నాటి పురుషోత్తం, కడవేరు హనుమంతు, టిఆర్‌యువసేన సభ్యులు వలందాస్ ప్రవీణ్, బోగ నర్సింహ, ఆటిపాముల మహేందర్, కొంగరి దేవేందర్, వలందాస్ భాను తదితరులు పాల్గొన్నారు.

# 9న శీతల పండుగ జరుపుకోవాలి

### సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్



చివ్వెంల, మేజర్ న్యూస్ : ఈ నెల 9న గిరిజనులు శీతల పండుగ జరుపుకోవాలని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ కోరారు. పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తున్న గిరిజన సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. గిరిజనులు ఐక్యంగా ఉండి వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# ఆరోగ్య మంత్రిని కలిసిన ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి నేతలు

- ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు తమకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలి
- జీవో నెంబర్ 1273 ద్వారా శిక్షణకు ఏర్పాట్లు చేయాలి
- తమపై జరుగుతున్న దాడులను, కేసులను అరికట్టాలి
- తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతల డిమాండ్





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మినిస్టర్ కోటర్స్ లో తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతలు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం, విజ్ఞాన దర్శిని కన్వీనర్ రమేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి వేదిక నేతలు శంకర్ ముదిరాజ్, టి రమేష్, బాల బ్రహ్మచారి, వెంకటరెడ్డి, హుస్సేన్, మోహన్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్స్ ఇవ్వాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జీవో నెంబర్ 12 73 ద్వారా వివిధ సెంటర్లలో 12900 మంది ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేశారన్నారు. కానీ వారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అనాటి ప్రభుత్వం అందించడంలో విఫలమైందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే జీవోను పునః ప్రవేశపెట్టి తద్వారా ఆర్ఎంపి ,పి ఎం పి లకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. రానున్న బడ్జెట్లో తమ శిక్షణ కోసం నిధులను కేటాయించి తమ జీవితాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వయసుతో సంబంధం లేకుండా ఈ వృత్తిని కొనసాగిస్తున్న అందరికీ గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారు తమపై చేస్తున్న దాడులను నిలిపివేసి ఇప్పటివరకు పెట్టిన కేసులను ఎత్తివేయాలని పేర్కొన్నారు. తమ సమస్యలను విన్నమంత్రి 15 నుంచి 20 రోజుల్లో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి వేదిక ద్వారా సమస్యను తన దృష్టికి తెచ్చినందుకు మంత్రి తమను అభినందించారని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన సంఘాల నేతలు కూడ ఐకమత్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం గుర్తించాలన్నారు. కనుక ఈ ఉమ్మడి వేదిక ద్వారా ఆర్ఎంపి, పిఎంపీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం సాగుతూనే ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది..

## ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించింది



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలకు, తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన నిబద్దతకు నిదర్శనమని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ శాఖ భూములు సాధించారు. కంటోన్మెంట్ ను మిలట్రీ పరిధి నుండి మినహాయింపు తెచ్చారు. ?తాజాగా స్మార్ట్ సిటీల కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగింపు సాధించారు. పదేళ్లలో కేసీఆర్ చేయలేనిది, ఆరు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించారని అన్నారు. పనిమంతుడికి, మాటల మాంత్రికుడికి తేడా ఇదేనని అన్నారు. అభివృద్ధి పట్ల అంకితభావంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళు తుందని అన్నారు. విపక్షాల విమర్శలకు ఆస్కారం లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలి అన్నారు. అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలి అన్నారు . అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సీ ని ప్రకటించాలి అన్నారు. పోటీ పరీక్షలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపైన ఎమ్మెల్సీ కోదండరాం వెంటనే స్పందించాలి అన్నారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి అమర్నాథ్ యాదవ్, జిల్లా బీజేవైఎం నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, హరి ప్రసాద్, సాయికుమార్, రాహుల్, సురేష్, పాషా, రాజు, శ్రీను, రాము, భరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో క్యాప్‌జెమినీ విస్తరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాప్‌జెమినీ చెన్నైలో అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తుంది. స్థానిక ప్రతిభకు సాధికారత కల్పిం చడంతో పాటు తమిళనాడులో ఆవి ష్కరణ, వృద్ధి, స్థిరత్వాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో కంపెనీ రాబోయే మూడేళ్లలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఐదు వేల సీట్లతో ఏప్రిల్ 2027లో ఇది పూర్తవుతుంది. క్యాంపస్ అధునాతన సమర్థవంతమైన సాంకేతికతలను ఏకీకృతం చేస్తుంది. రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించనుంది. నిర్మాణ సమయంలో వర్షపు నీటి సేకరణ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఆధారితమైన ఈ గ్రీన్ క్యాంపస్ స్థిరమైన వ్యాపార పద్ధతుల పట్ల క్యాప్‌జెమిని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మూడు కోట్లు ఇవ్వనుంది. ఈ సందర్భంగా క్యాప్‌జెమినీ ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ విజయ్ చంద్రమోహన్ మాట్లాడుతూ చెన్నైలో మా కొత్త నిర్మాణాన్ని ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. పరిశ్రమ భవిష్యత్తును రూపొందించడంలో తమిళనాడులో ఆవిష్కరణ, స్థిరమైన వృద్ధిని స్థానిక ప్రతిభపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. కమ్యూనిటీల శ్రేయస్సును మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టీఆర్‌బీ రాజా మాట్లాడుతూ నగరంలో ఆఫీస్ స్పేస్ వేగవంతమైన వేగానికి రుజువుగా, టెక్నాలజీలో పెట్టుబడుల కోసం చెన్నై ప్రపంచవ్యాప్త గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయం మన స్థానిక ప్రతిభ నాణ్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. 2030 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే రాష్ట్ర దృష్టికి మరింత మద్దతునిస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఎంకే స్టాలిన్ కీలక పాత్ర పోషించారన్నారు. ఈ అత్యాధునిక సౌకర్యాల నిర్మాణాన్ని ప్రారంభించినందుకు క్యాప్‌జెమినీని అభినందిస్తున్నట్లు తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా : పన్నాడి రమేష్

### కెపి హెచ్ బి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పాటు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పన్నాడి రమేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షుడుగా పన్నాడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు నర్సిములు నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు స్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, చంద్రమౌళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులిగోళ్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ లో పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు అల్లాపూర్ డివిజన్ నివాసి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ కు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ మా మిత్రుడు, సోదరుడు, సేవా భావం కలిగి ఉన్నవాడు అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపును సంపాదించుకున్నటువంటి మా శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి మరొకసారి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి యాదవ్, అల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు, మీడియా మిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు



హైదరాబాద్: ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియాను ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మరియు ఫిట్ ఇండియా మూమెంట్స్ వారు గుర్తించారు. నీతి ఆయోగ్ భారత ప్రభుత్వం వారు ఆమోదించారు. మన తెలంగాణ క్రీడాకారులు “ఇండో నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ - 2024”కి ఎంపికయ్యారు. నేపాల్ రంగశాల స్టేడియం (పోఖారా)లో జూన్ 26, 27, 28, 29, 30 2024న నిర్వహించారు. ఖేలో భారత్ యూత్ గేమ్స్ అథ్లెటిక్స్, కరాటే, కబడ్డీ, సిలంబం, యోగా, ఫుట్‌బాల్, ఖోఖో, ఎయిర్ రైఫిల్ షూటింగ్, ఆర్చరీ, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, తైక్వాండో, నేపాల్ లో జరిగింది. తెలంగాణా రాష్ట్ర ఎయిర్ రైఫిల్ షూటింగ్ ప్లేయర్లు “ఇండో-నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024”లో 10మీ ఎయిర్ రైఫిల్ షూటింగ్ టార్గెట్- పీప్-సైట్ పాల్గొని వ్యక్తిగత, ద్వంద్వ జట్టు వంటి వివిధ విభాగాల్లో 6-బంగారు, 2 సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. ఇందులో చక్రత్ సాయిహన్సిక అండర్ 17 ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్‌కి 1-సిల్వర్ మెడల్, సర్దార్ అంగద్ సింగ్ సిద్ధూ అండర్ 17, ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్‌లో 1-సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. గుగ్లావత్ సురేందర్ - అండర్ 25, పిస్టల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ ద్యూ-టీమ్‌లో 1-గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. రాథోడ్ సంతోష్ అండర్ 30 లో బ్రేక్ బారెల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, ద్యూ-టీమ్ 1- సిల్వర్ మెడల్, బైరగోని అరుంకుమార్ - ఓపెన్ కేటగిరీ ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ , 1- ద్యూ-టీమ్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకుని సత్తా చాటారు.

# లక్ష్మీపురం కాలనీలో పోకిరీల హల్‌చల్

## మత్తు పదార్థాలు సేవించి వీరంగం

## వచ్చిపోయే వారిపై జులుం

## భయభ్రాంతులకు గురవుతున్న మహిళలు



కోదాడ, మేజర్ న్యూస్ : లక్ష్మీపురం కాలనీలో పోకిరీలు హల్‌చల్ చేస్తున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువకులు కాలనీలో నిర్మాణంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో ప్రతి రోజు మత్తు పదార్థులు సేవించి ఆ ప్రాంతంలో వీరంగం సృష్టిస్తున్నారు. మత్తు పదార్థాలు సేవించడంతో ఓ రకమైన ట్రాన్స్‌లో ఉన్న యువకులు ఈలలు వేయడం, కేకలు వేయడం, తూగడం, డ్యాన్స్ చేయడం వంటి చర్యలు చేస్తున్నారు. రహదారిపై వచ్చిపోయే వారిపై దాడులకు పాల్పడుతున్నారు. కాలనీ వాసులు ఎవరైనా దగ్గరకు వెళ్లి మీరు ఎవరు బాబు అని ప్రశ్నిస్తే వారిపై టపా టపా అంటూ వీరబాదుడు బాదుతూ దాడికి పాల్పడుతున్నారు. ప్రతి రోజు రాత్రి ఇలాంటి చర్యలు జరుగుతుండడంతో మహిళలు ఆ పరిసర ప్రాంతంలోకి రావాలంటేనే జంకుతున్నారు. మత్తుకు బానిసైన వారి చర్యల వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. పోలీసులు, ఇతర శాఖల అధికారులు స్పందించి మత్తుకు బానిసైన వారిని చాకచక్యంగా పట్టుకొని డీఅడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని పలువురు కోరుతున్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ...

సూర్య
03-07-2024 బుధవారం

# ప్రభుత్వ ఐటిఐ దగ్గర హైవేపై అండర్‌పాస్ నిర్మించాలి

– సిపిఎం



భువనగిరి మేజర్‌న్యూస్ః సిపిఎం భువనగిరి మండల కమీటి ఆద్వర్యంలో పోరుబాటలో భాగంగా ప్రభుత్వ ఐటిఐ దగ్గర హైవేపై అండర్ పాస్ నిర్మించాలని ,ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇక్కడ నుండి పెంచికల్‌పహడ్,కృష్ణాపురం,గ్రామాలతో పాటు మూడు మండలాలకు సంబందించిన 24 గ్రామాలకు పోవడానికి ఇదే ధారి అని,ఇక్కడ నేషనల్ హైవే అధికారులు వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఇప్పటికే ఇక్కడ సుమారుగా 100 మందికి పైగ యాక్సిడెంట్స్ జరిగినాయని,నేతలు యాకిడెంట్స్ జరిగినప్పుడే హామీలు ఇవ్వడం అతరువాత మరచిపోవడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తపరిచినారు.ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమములో నరసింహ, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కమీటి సభ్యులు సిలివేరు ఎల్లయ్య,నాయకులు వడ్డబోయిన వెంకటేశం, గుండెబోయిన దానయ్య, ప్రజలు సిరికొండ కృష్ణ,సిలువేరు రాజు, నరసింహ, బసాని కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి తోమాల సేవ



భువనగిరి మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వెలసిన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 5ః30 గంటలకు స్వామి వారి ప్రదాన ఆలయంలో తోమాల సేవను నిర్వహించారు. తోమాల సేవలో స్వామి వారికి ప్రత్యేకంగా పూలతో ఆలంకారం చేసి ప్రదక్షణ చేసారు.

# పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన మండల కార్యాలయ సిబ్బంది



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సుమతి పురుషోత్తం ముగిసిన ఐదు సంవత్సరాలు ప్రజలకు, అధికారులకు ఎంపీపీ కార్యాలయం ద్వారా తమ సేవలను అందించి జూలై 4వ తారీఖు నాడు పదవి కాలం పూర్తి అవుతున్న సందర్భంగా పదవి విరమణ శుభాకాంక్షలు ఎంపీడీవో ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనముగా సన్మానించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రావుల రాంబాబు యాదవ్, ఊర్ల గొండ వెంకటయ్య, రమేష్, మండల కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొని శుభాభివందనాలు తెలియపరిచారు.

### డిండి మోడల్ స్కూల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న

# ప్రిన్సిపల్ కర్ణాకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి



### ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వీ

డిండి, మేజర్‌న్యూస్ : గుండ్లపల్లి మండలం మోడల్ స్కూల్ ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయు లు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, టిఆర్ఎస్వి నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థులతో, సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలతో దూషిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని కళాశాలలో గ్రూపులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం ప్రిన్సిపాల్ అని నిధుల దుర్వినియోగం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేకంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని, అవినీతి అక్రమలపై ప్రశ్నించిన విద్యార్థులను సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే సస్పెండ్ చేయాలని పాఠశాల నిధులపై విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బలుముల ప్రేమ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, నాయకులు కాంపల్లి భాను బొల్లె అరవింద్ వెంకటేష్, దేవేందర్, ఉదయ్, శశ్వంత నవీన్, సిద్ధు, అరుణ్, శివ, బన్ని, జగదీష్, రవి తేజ, రాము పాల్గొన్నారు.

# చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

### ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన జర్నలిస్టులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలతోపాటు, ప్రభుత్వ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విలేకరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ దంపతులు, జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుద్యోగ సమస్యల పై ఎమ్మార్వోలకు వినతి

### నేరాళ్ల అజయ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల ఎమ్మార్వోలకి నిరుద్యోగుల సమస్యలపై వినతి పత్రం మంగళవారం అందజేయడం జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గంలోని 4 మండలాల ఎమ్మార్వోలకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చ కుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభు త్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం. ఈ కార్యక్ర మంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, బీజేవైఎం జిల్లా నాయకులు శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, శంకర్, బీజేవైఎం పట్టణ కార్యదర్శి అక్షయ్ కుమార్, బీజేవైఎం మండల నాయకులు బిక్షపతి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.